
# విలునామా!!

**అడవి సూర్యకుమారి**



జీతగాళ్లు ధాన్యం బస్తాలు బండి మీద వేసుకొచ్చారు. పదిమంది నడుమ పంచాయితీలో వున్న శేఖరం బండి చూస్తూనే ఊత కర్రలు తోడుగా అరుగు మీద నుండి లేచాడు.

"ఎల్లన్నా! తమ్ముడేడిరా!" అడిగాడు.

"ఆరింకా పొలంకాడే ఉన్నారండీ - ధాన్యం ఇంటికాడేసి రమ్మన్నారు." అన్నాడు ఎల్లన్న మిగతా వాళ్ల భుజాలకి బస్తాలెత్తుతూ.

"ఏం పొలం పనులో! వేళకి అన్నానికి రాడుగదా! ఇట్లా అయితే వీడి ఆరోగ్యం ఏంకాను! ఒరేయ్, మీరు వెంటనే పోయి నేనింకా భోంచెయ్యలేదని చెప్పండ్రా" శేఖరం కర్రసాయంతో లోపలికొస్తూ ధాన్యపు గది తాళం తీస్తూ అన్నాడు.

పనివాళ్ళు ధాన్యపు బస్తాలు లోపలవేస్తూ "అట్లాగే నయ్యా" అన్నారు.

అన్నీ లోపలకి చేరవేసి వరండా దిగువన నిలబడ్డాడు.

"ఏంట్రా! నిలబడ్డారూ! వెళ్లక!" వాళ్ళ జాగు చూసి సహించలేక అన్నాడు శేఖరం.

మరేం లేదండి. ధాన్యం కొలు స్తారేమోనని"

"ఇప్పటికే ఆలస్యమైంది. రేపు చూద్దాంలే తమ్ముణ్ణి రానీయండి"

మిమ్మల్నడిగి కొలిపించుకో మన్నారండి. తమ దయయింకో"

"అయినా బాబూ, ప్రతి ఏడూ ఇదేపాట! ఆరెన్నడైనా గింజ కొలిచారా! అంతా తమ చేతుల మీదుగా జరగాల్సిందే గానీ, కొలవండి బాబూ కొలవండి త్వరగాపోతాం మరి"

ఎల్లన్న చొరవగా గోతం పరుచుకొని కూర్చున్నాడు, శేఖరం నవ్వి, రెండు బస్తాల ధాన్యం బైటికి తీయించి అందరికీ కొలిచి పోశాడు. వాళ్ళవి భుజాలకెత్తుకుని పోయారు ఆనందంగా.

"మరిమేం సాయంకాలం కలుస్తాం శేఖరం బాబూ" అంటూ సెలవు తీసుకున్నారు అరుగు మీది పెద్ద మనుషులు.

మరో అరగంటకి శ్రీధరం పొలం నుండి వచ్చాడు. వస్తూనే "అదేంటన్నయ్యా, నాకోసం ఎందుకాగావు! కాస్త పని ఎక్కువుందంటేనిగా"

ఎదురొచ్చిన అన్న కూతురు శాంతకి బంతిపూల బుట్ట అందిస్తూ అన్నాడు.

"అప్పుడే రెండు దాటుతోంది. అన్నదమ్ము లిద్దరూ నువ్వెందుకాగా వంటే నువ్వెందు కనుకుంటూం డండి. సాయంకాలం కూడా అవుతుంది" విశాల వరండాలో కొచ్చి అంది.

"నీదే ఆలస్యం తల్లీ. ఇదిగో కాళ్ళు చేతులు కడుక్కొని వస్తా" అంటూ పెరటి వైపు వెళ్ళాడు శ్రీధరం. విశాల అన్నదమ్ము లిద్దరికి వడ్డించింది.

భోజనంచేస్తూ "ఇందాక ఆవిశాఖ వాళ్ళ దగ్గరి నుండి ఉత్తరం వచ్చిందిరా, శాంతి వాళ్ళకి నచ్చిందట" అని ఆగాడు శేఖరం.

"ఇంకేమిటి!కట్నం గురించేనా!"

అన్న ఆగింది దాని దగ్గరే అని ఊహించాడు శ్రీధరం.

"ఔను వాళ్ళు నలభై వేల్లో ఉన్నారు. ఖర్చులు కల్పుకొని అరవై వేలు. మనం తూగ గలమా అని"

"అదేంటన్నయ్యా! మంచి సంబం ధం, డబ్బు గురించి- పోనిస్తామా! శాంతి సుఖం కంటే మనకేంకావాలి?"

"అది కాదురా! శాంతి కొక్కదానికే అరవై వేలు ఖర్చుపెడితే ఎలా? నీకూ ఇద్దరాడపిల్లలున్నారు, హాస్టల్లో వుండి



చదువుతున్న మగ పిల్లలున్నారు. వాళ్ళ ఖర్చులు... ఇవన్నీ తలచుకుంటే..."

"అన్నీ అవే సక్రమంగా జరుగుతాయి. శాంతి మటుకు నాపిల్ల కాదా ! దాని బాధ్యత నాకు లేదా! నువ్వు డబ్బు గురించి చూడకు, నాన్నే మన్నారు"

'ఆయన కిష్టమే'

"మరింక ఆలస్యందేనికి! ఏం వదినా? విశాల వైపు చూస్తూ అడిగాడు శ్రీధరం.

అన్నీ సక్రమంగా కుదిరితే మాఘంలో చేయొచ్చు" అంది విశాల.

"అన్నీ కుదురుతాయి. నేను పొలానికి పోతూ శాస్త్రి గార్నిటు పంపుతాను" లేచాడు శ్రీధరం.

ఓ పావుగంట పొలం విషయాలు అన్నగారితో మాట్లాడి కండువా భుజం మీద వేసుకొని కర్రచేత పుచ్చుకొని పొలానికి బయల్దేరాడు శ్రీధరం.

"చీకటి పడకుండా వచ్చేయ్, పురుగూ పుట్రా ఉండేను" కేకేశాడు శేఖరం.

శ్రీధరం నవ్వుకుంటూ 'అలాగేలే' అన్నాడు బైటికెళ్తూ.

నలభై ఏళ్ళు రాబోతున్నాయి తనకి, అన్నయ్య దృష్టిలో తనింకా చిన్నవాడే.

దారిలోనే పున్నీ శాస్త్రి గారింటి కొచ్చాడు శ్రీధరం,. అతణ్ణి చూస్తూనే శాస్త్రి "రావయ్యా శ్రీధరం, రా...రా, ఏమిటి విశేషం! నువ్వే వచ్చావూ!"అన్నాడు కుర్చీ చూపుతూ.

"మా శాంతికి సంబంధం కుదిరింది శాస్త్రిగారూ! ఆ విషయమే చెప్పి రమ్మన్నాడన్నయ్య"

"శుభం! ఇదిగో! ఇప్పుడే బయల్దేరుతున్నా. అన్నట్లు శ్రీధరం ఈ ఏడు ప్రతి ఏటికిలా కాక కాస్త ఎక్కువివ్వాలయ్యా. అమ్మాయి వచ్చే నెలలో పురిటి కొస్తోంది కూడా"

"పంట చేతికి రాగానే శాస్త్రిగారికీ, గుడి పూజారి గారికీ తొలుతగా కొంత ధాన్యం పంపే ఆనవాయితీ ఏనాటి నుండో వుంది. అదే మరికొంచెం ఎక్కువ కావాలంటు న్నాడు శాస్త్రి."

"అలాగే, అన్నయ్యకి చెబ్తాలెండి" అన్నాడు లేస్తూ శ్రీధరం.

సంక్రాంతి వచ్చేసింది.

ఈ ఏడు పంటలు బాగానే పండాయి, ధాన్యం గాదెల నిండా చేరింది.

శారద కూడా పండక్కి భర్తతో పుట్టింటి కొచ్చింది. ఆమె ఆ ఇంటి ఒక్కగానొక్క ఆడపడుచు.

సెలవులకి పట్నం నుండి పిల్లలొచ్చారు. పిల్లా జెల్లాతో ఇల్లంతా సందడిగా కళకళ లాడుతోంది. ఆ మూడ్రోజులూ ఇంటి ముందు కొచ్చిన వారినెవర్నీ ఉట్టిచేతుల్తో పంపలేదు శేఖరం.

గంగి రెద్దుల వాడినుండి గుడి పూజారి గారి దాకా అందరినీ తృప్తిపర్చాడు.

"ఏమైనా శేఖరం చేతికి ఎముక లేదండి" అంటూ గుమ్మడి కాయలు, వంకాయలు, దోస కాయలు మూటకట్టుకొని, భుజాన వేసుకొని, ధాన్యం సంచులు చేతపుచ్చుకున్నాడు పూజారి గారు.

"ఉంచండి, జీతగాడితో పంపి స్తాను" అన్నాడు శేఖరం ఆయన అవస్థ గమనించి.

ధాన్యపు సంచులు అందు కున్నాడు ఎలన్న, పూజారి గారు అనేకమైన ఆశీర్వాదాలిచ్చి కూర గాయల మూటతో వెళ్ళిపోయాడు.

అందరితో పాటు బావమరిదికి బట్టలు చెల్లెలితో పంపించాడు శేఖరం.

పది నిముషాల్లో ఖిన్న వదనంతో వచ్చింది.

"బాగా లేవా బట్టలు" అడిగాడు శ్రీధరం.

"ఆయనకి బట్టలొద్దట. కలర్ టీ.వీ. కావాల్ట" అంది మెల్లగా.

"ఇక్కడ పెళ్ళికెదిగిన ఆడపిల్ల వుంది. వీళ్ళే మామలు కాబోతున్నారు. ఇంకా ఆయనకి బావమరిది.లాంఛనాలు కావాలా! అడిగే వాళ్ళకి లేకపోతేసరి " ఈసడింపుగా అంది శ్రీధరం భార్య.

శ్రీధరం భార్య వైపు చూశాడు. "ఇక్కడ అన్నయ్యున్నాడు. నువ్వు మాట్లాడటమేమిటి?" అని దానర్థం. ఆమె గిరుక్కున లోపలికి వెళ్ళి పోయింది. రెండు నిముషాల మౌనం తర్వాత–

"అలాగే లేమ్మా! పండగపూట అతన్నిలా కొత్త బట్టలు తిప్పి పంపటం నాకేం బాగాలేదు తీసుకో మని చెప్పు ."

తమ్ముడికేసి చూసి,"ఆ ఏర్పాటేదో చూడు" అన్నాడు శేఖరం.

ఆ మరునాడు విశాల అన్నగారు కారులో వచ్చాడు. తిరుపతి కెళ్తున్నారట. అట్లాగే చెల్లెల్నీ, బావమరిదినీ తీసికెళ్ళాలని అతనుద్దేశం.

పిల్లలు ఆరోజే హాస్టల్ కెళ్ళిపోయారు. తండ్రీ, తమ్ముడూ బలవంతం చేయటంతో శేఖరం, విశాలతో తిరుపతికి బైలుదేరక తప్పింది కాదు.

దక్షిణ దేశ యాత్రలన్నీ పనిలో పనిగా ముగించాడు, నెల పది హేనురోజులకి ఇల్లు చేరుకున్నారు శేఖరం, విశాల. ఇంట్లో శ్రీధరం, భార్య, పిల్లలు కన్పడలేదు. వంటింట్లో తమ దూరపు బంధువు వరమ్మగారు వంట చేస్తోంది.

ఎల్లన్న శేఖరానికి జరిగిన సంగతంతా వరండాలోనే చెప్పే శాడు.

"పెద్దయ్యకి మీరెళ్ళాక శానా జబ్బు చేసిందండి. లాయర్ గోర్ని పిలిపించి వీలునామా రాయించారు. ఇక్కడున్న పొలాలు, ఇల్లు, పశువులు అన్నీ మీవంట. పట్నంలో ఇల్లొక్కటే శ్రీధరం బాబు కంట. ఇది తెలిసి చిన్నమ్మ గోరు శానా గొడవచేశారు. శ్రీధరం బాబేమీ మాట్లాడ లేదు, మీరుత్తరం రాశారంటగా ఈరోజ మస్తున్నారని. విన్నవే శ్రీధరం బాబు అమ్మగార్ని, పిల్లల్ని తీసుకొని పట్నంపోయాడు. ఉద్యోగం చూసుకుంటాట్ట."

వెంటవే తండ్రి పడుకున్న గదిలోకి ఊత కర్ర సాయంతో వెళ్ళాడు శేఖరం.

"ఏంటి నాన్నా ఏమిటి? ఏం జరిగింది! ఎందుకిలాంటి పని చేశారు?"

పరమేశం కొడుకు చేతిని తనచేతిలోకి తీసుకుంటూ—

"నీకు న్యాయమే చేశాను బాబూ! నువ్వు అవిటి వాడివి, కాలులేదు – ఈ ఆస్తి అయినా లేకపోతే ఎలా బతకుతావ్రా. వేనుండగానే సరిగ్గా పంచితే, ఆ తర్వాత మీ మధ్య ఈ ఆస్తికై గొడవలురావు. నీకు అన్యాయమూ జరగదు: శ్రీధరం చదువుకున్నాడు— తెలివైనవాడు; ఆరోగ్యవంతుడు— వాడెలాగైనా బతగ్గలడు. అయినా వాడికేమీ తక్కువివ్వలేదు, పట్నంలో ఇల్లువాడిదే!"

"అయినా వాడిప్పుడు ఇంట్లోంచి వెళ్ళిపోవాల్సిన అవసరమేమిటి? అనారోగ్యంతో నువ్వేదో రాయిస్తే అదిపట్టుకొని ఇంట్లోంచి పోతాడా?" బాధగా అన్నాడు శేఖరం.

" వాడు వెళ్ళిపోయాడన్న బాధవున్నా నీకు న్యాయం చేశానన్న తృప్తి నాకు మనశ్శాంతి నిస్తోంది."

శేఖరం మాట్లాడ లేక పోయాడు. తమ్ముడు, మరదలు, పిల్లలు లేనిలోటు కొట్టొచ్చినట్లు కన్పిస్తోందతనికి.

ఒక్కడూ అన్నానికి కూర్చొని పక్కన శ్రీధరం లేకపోవడంతో కంచంలో చెయ్యి కడుక్కున్నాడు.

ఆ రాత్రి నిద్రపోలేదతను. మర్నాడు ఉదయాన్నే ఎల్లన్నను తోడు తీసుకొని బండిలో పట్నం వెళ్ళాడు. సాయంకాలానికే తిరిగొచ్చాడు.

"ఎలా ఉన్నాడ్రా చిన్నాడు? రమ్మనక పోయావా!" అడిగాడు పరమేశం

"బ్రతుకు తెరువు వెతుక్కుంటు న్నానన్నయ్యా, ఇప్పట్లో ఊరికి రాను అన్నాడు" బాధగా చెప్పాడు శేఖరం.

చాలా దీర్ఘంగా గడిచిందారోజు, శేఖరానికి తానవిటివాడా! నిస్సహాయుడా!

'అవిటివాణ్ణి నేను' అన్న సంగతి నాకింత కాలం గుర్తు రాలేదేం? ఇన్ని సంవత్సరాలు ఈ అవిటి తనం ఏమైంది ఈరోజే ఎలా రాగల్గింది!

తన అవిటితనాన్ని పదేపదే గుర్తుచేస్తున్న తండ్రి మాటలు అదే పనిగా చెవిలో మార్మోగు తున్నాయి. ఇంట్లోవుండి పెత్తనం చేసేతను పొలంపనులు ఏంచేయ గలడు.

ఇప్పుడు తను ఒంటరిగా జీవితంతో పోరాటం సాగించాలంటే చెప్పరాని నిస్పత్తువ ఆవహిస్తోంది.

రోజులు వారాలుగా నెలలుగా గడిచాయి.

శేఖరం బండి కట్టించుకొని పొలానికెళ్ళి వారం రోజులు గడిపేసరికి జ్వరం వచ్చేసింది. ఆ తర్వాత అతను మళ్ళీ పొలం మొహం చూడలేదు, జీతగాళ్ళే అంతా చూడ సాగారు. వాళ్లదే ఇష్టా రాజ్యమైంది. మూణ్ణెల్ల పంట తెచ్చిపోశారు.

శేఖరం ఆశ్చర్యపోయాడు.

"ఇదేమిట్రా! ఇంత తక్కువ ధాన్యం వచ్చింది. ఎరువులూ, మందులూ బాగానే వేశారు, పంట బాగా పండిందని నలుగురూ చెబుతూంటే...."

"ఎవరయ్య! ఎవరయ్యా చెప్పింది? అంత మామీద నమ్మకం లేకపోతే మీరే వచ్చి చూసుకోండి రేపటాల నుండి. ఏదో తమరు కాళ్ళు లేక ఇబ్బంది పడ్తున్నారు గదా! అని మేం రెక్కలు ముక్కలు చేసుకొని ధాన్యం తెచ్చి మీ నట్టింట పోస్తే ఎదురు మాకే మాటలా!" అన్నాడు ఎల్లన్న.

శేఖరం హతాశుడయ్యాడు, కుంగిపోయాడు. ధాన్యం తగ్గి నందుక్కాదు.

తాను కుంటి వాణ్ణనీ, నిస్సహాయుణ్ణనీ, పాలేరు జాలి చూపినందుకు. జాలి చూపుతూనే వాడు చేసిన మోసానికి ఏమీ చెయ్యలేని స్థితిలో పడి పోయాడు శేఖరం.

సమయానికి డబ్బు సమకూరక శాంతికా సంబంధం తప్పిపోయింది. ఇంట్లో శ్మశాన నిశ్శబ్దం తాండ విస్తోంది.


వచ్చిన ధాన్యంలో సగం అమ్మగా వచ్చిన డబ్బు పట్నంలో హాస్టల్లో వున్న పిల్లలకి మనియార్డర్ చేశాడు. వాళ్ళ చదువులెలా ఉన్నాయో, సరిగ్గా కాలేజీకి పోతున్నారో లేదో కనుక్కునే నాథుడు లేడు.

డబ్బు పంపమని వాళ్ళు రాసి నప్పుడల్లా వందలు వందలు పంపు తున్నాడు శేఖరం.

"ఇదేమిటి? ఇది వరకు వీళ్ళిలా చీటికి మాటికీ డబ్బు పంపమని వ్రాసేవాళ్ళు కాదు. ఈ మధ్య వీళ్ళకింత ఖర్చు లెక్కువయ్యాయేంటి?" అంటోంది విశాల.

"ఏం చెయ్యను? ఇంతకుమించి నేనేంచేయగలను?" తనకాళ్ళ వైపు చూసుకుంటూ కంఠం జీరబోగా అన్నాడు శేఖరం.

విశాల కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అవి శేఖరం కంటపడ్డాయి. ఇంతకాలానికి తన అవిటి తనానికి దుఃఖిస్తోంది విశాల. విధి వక్రించి యాక్సిడెంట్‌లో కాళ్లుపోయి ఇలా చెక్క కర్రలతో ఇన్నేళ్ళు గడిపినా ఏనాడూ తనకి కాళ్ళులేవన్న సంగతి తనకి గుర్తురాలేదు – ఈనాడు ప్రతి ఒక్కరికీ పాలేరు నుండి యజమాను రాలిదాకా అందరూ తన అవిటి తనానికి బాధపడ్తున్నారు జాలి పడ్తున్నారు. ఛీ..ఛీ.. ఎదుటి వాళ్ళ జాలి భరించడం ఎంతకష్టం!!



శేఖరం మనసులో రోజు రోజుకీ కుళ్ళిపోతున్నాడు. ఎప్పుడూ తనవాకిట్లో పదిమందీ చేరి తన సలహా, సహాయాలు అర్థించేవారు.

తను కుర్చీ దిగకుండా కూర్చొని పనులుజరిపించేవాడు, ఇష్టం వచ్చినట్లు దాన ధర్మాలు చేసేవాడు.

ఇప్పుడా దాన ధర్మాలేవి? అలా సలహా అడిగే వాళ్ళేరి?

ఇలా అందరూ తనని వంటరి వాణ్ణి చేశారెందుకనీ! శ్రీధర్‌కి తను ద్రోహంచేసినట్లు చెవులు కొరుక్కుంటున్నారు. తను కన్పిస్తే మొహాలు తిప్పుకు పోతున్నారు. ఏమైంది వీళ్ళందరికి? జీతగాళ్ళు ధాన్యం పొలం నుండి అట్నించటే ఇళ్ళకి చేరవేసుకొని మిగతాది తెచ్చిస్తున్నారు.

'ఇదేమిట్రా!' అని గద్దిస్తే

"మీరిచ్చేది ముందుగానే తీసుకుంటున్నాం, ఇక్కడి దాకా తేవటం, మీకు కొలిచే శ్రమ తగ్గిస్తున్నాం" అన్నారు.

కాస్త గట్టిగా మందలిస్తే –

"మేం మానేస్తాం, ఇంకెవరినైనా చూసుకోండి మరి" అంటున్నారు.

తను చూసుకోలేని వాడనేగా వాళ్ళ అహంకారం.

పిల్లి పెళ్ళాగి పోయింది. ఎటు వైపు చూసినా అంతా అస్తవ్యస్తం, అయోమయం తన బ్రతుకంతా అంధకారమయం.

నిజంగా.... నిజంగా తానిప్పుడు అవిటివాడు.

ఆనాడు... నా తమ్ముడే నాకాళ్ళుగా నిలబడ్డాడు. ఈనాడు అలాంటి తమ్ముడేడీ? ఏడి? వాడెలా దూరమయ్యాడు! ఎందుకు దూరమయ్యాడు నాకు! కారణం ఏమిటి?

కారణం!

ఆ..... వీలునామా!

అది వీలునామానా! కాదు! అది వీలునామా కాదు.


అది నా పాలిట కత్తుల వంతెన.

నా తమ్ముణ్ణి నాక్కాకుండా చేసింది.

ఇదంతా చేసింది నాన్నే. ఆయనే దీనికి బాధ్యుడు.

శేఖరం తండ్రి గదిలో కెళ్ళాడు. అతనిలోని మార్పుని గమనించాడు పరమేశం.

కోపంగా తండ్రి కేసి చూస్తూ "నువ్వు... నువ్వే నాకు [illegible] నువ్వు [illegible] మేలు చేయలేదు. [illegible] నా మీద జాలి పడమని [illegible] మనిషిలా నువ్వు చూడలేదు. [illegible] ఎవరన్నారు? నా తమ్ముడే [illegible]



## అటు క్రికెట్ ఇటు బిజినెస్ నడుపుతున్న కపిల్

టెస్టుల్లోనే గాక వన్‌డే ఇంటర్నేషనల్స్‌లోనూ రికార్డు స్థాపించి, క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన కపిల్ వ్యాపారంలోనూ దిట్ట! అతడి 'దేవ్ ఫీచర్స్' క్రీడాభిమానులకు తెలిసిందే! అంతేగాక చండీగఢ్‌లో తన పేరు మీదనే ఒక స్టార్ హోటల్ ఉంది. క్షణం తీరిక లేని కపిల్ వ్యవహారాలన్నీ అతని భార్య రోమీ చూసుకుంటుంది! అంతేగాక మోడలింగ్ మీద కపిల్ ఏడాదికి 10 నుండి 15 లక్షలు సంపాదిస్తాడు.

–రంజన

నాకు దూరం చేసి నన్ను నువ్వు ఈనాడు అవిటి వాణ్ణి చేశావ్. ఈ భాగాల పంపకంతో నాకు ద్రోహం చేశావ్.'

ఏనాడూ పల్లెత్తు మాటనని శేఖరం తండ్రిపై విరుచుకుపడ్డాడు. ఆ తర్వాత ఓ వారం రోజుల పాటు అతను తండ్రికి మొహం చూపించ లేదు.

మంచంలో వున్న పరమేశానికి పరిస్థితి అర్థమై తను ఎక్కడ తప్పు చేసిందీ తెలిసొచ్చింది.

కొడుకుల విషయంలో తను చాలా తొందరపడి పొరబడ్డాడు. కబురు పంపి చిన్న కొడుకును పిల్పించాడు. రెండవ రోజుకల్లా వచ్చాడు శ్రీధరం.

"నేను నీ అన్న విషయంలో చాలా పొరబడ్డానురా" అన్నాడు పరమేశం కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ.

తండ్రి కంటనీరు చూడలేక పోయాడు శ్రీధరం.

"ఏమిటి నాన్నా! ఇప్పుడే మైందనీ!" ఓదార్చబోయాడు.

తన బలహీనమైన చేతులతో కొడుకు చెయ్యిపట్టుకొని ఏవో కాయితం ముక్కలు అతని చేతిలో పెట్టాడు పరమేశం!

శ్రీధరం వాటిని చూసి ఆశ్చర్య పోయాడు....అవి చిరిగిన వీలునామా కాయితాల ముక్కలు!.

★ ★ ★

